ఆలయ ప్రతిష్ట పెంపొందించే విధంగా...

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

భక్తుల దర్శనార్థం బస్‌స్టాండ్ నుంచి ఆలయం వరకు ఉచిత బస్సు ఏర్పాటుచేస్తాం: ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రతిష్ట పెంపొందించే విధంగా ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక చేపట్టనున్నట్లు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తెలిపారు. శ్రీకాళహస్తి దేవస్థానంనందు ఆలయ ఇఓ, అధికారులతో బుధవారం సమీక్ష సమావేశంను ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట పెంపొందించే విధంగా ఆలయఅభివృద్ధి చేసి ప్రక్షాళన చేసి చూపిస్తామని తెలియజేశారు, శ్రీ కాళహస్తి దేవస్థానం దర్శనార్థం సుధీర తీరాలనుంచి శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఉచిత బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

2

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 01 ఆగస్టు 2024

8 పేజీలు

.... ప్రభుత్వ పధకాలను ....

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

\- కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - చిత్తూరు : రామకుప్పం రైతులకు రాష్ట్ర, మరియు కేంద్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ ఆధునిక సాంకేతిక వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో కడా ప్రత్యేక అధికారి వికాస్ మర్మత్ తో కలిసి ఉద్యానశాఖ రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మండల పరిధిలో ని చాలా వరకు రైతులు ఉద్యాన పంటలపై ఆధారపడి జీవిస్తున్నారని ఇందుకు సంబంధించి రాష్ట్ర మరియు కేంద్ర ప్రభు త్వాలు అమలు పరుస్తున్న ఆధునిక పరిజ్ఞానంతో అమలు పరుస్తున్న

2

ఆగస్ట్ 5 లోపు...

అన్నా క్యాంటీన్ల పనులు పూర్తి కావాల్సిందే

\- వినాయకసాగర్ ను శుభ్రంగా ఉంచండి

\- కమిషనర్ నారపురెడ్డి మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి : తిరిపతి నగరపాలక సంస్థ పరిధిలో పునః ప్రారంభానికి సిద్దం చేస్తున్న అన్నా క్యాంటీన్ల పనులు ఆగస్ట్ 5 లోపు పూర్తి చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం తెల్ల వారుజామున రాజన్న పార్కు సమీపంలోని మస్టర్ గది వద్ద ఉద్యోగుల హాజరు నమో దును కమిషనర్ పరిశీలించారు.

2

రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు

రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలి : కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకు ండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంక టేశ్వర్ సంబందిత అధికారులను ఆదేశించారు .బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు, రవాణా, ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖ తదితర అధికారులతో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వాహనదారులు రోడ్డు భద్రత నియ మాలు పాటించి ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు. నాయుడుపేట దగ్గర రోడ్డు ప్రమా దంలో ఇద్దరు చనిపోయారని ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఆయా శాఖల వారీగా బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రమాదం జరిగిన తర్వాత సమాచారాన్ని హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఐ రాడ్ వెబ్సైట్ నందు ఆన్లైన్లో పొందుపర చాలని తెలిపారు. గుడ్ సమా రిటన్ ప్రమాదం జరిగినప్పుడు దగ్గరగా ఉన్న వ్యక్తులు ప్రమాదం జరిగిన గంటలోపు

2లో

14 లోపు పిల్లలు

బడిలో ఉండాలి

2

- వార్త 4లో

క్లాప్ ఆటో డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి

- వార్త 4లో

వెంకటరమణ సేవలు అమూల్యం

- వార్త 8లో

ముఖ్యమంత్రి కలెక్టర్లతో సమీక్ష నేపథ్యంలో

నివేదికలు సిద్ధం చేయండి

- వార్త 8లో

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

(మొదటి పేజీ తరువాయి) ఆర్టీసీ బస్టాండ్ నుండి భక్తులకు ఎవరైనా ఇబ్బందులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానానికి వచ్చే భక్తులు డిజిటల్ మనీతో టికెట్లు కొనే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నాని తెలిపారు. రేణిగుంట విమానాశ్రమం నందు శ్రీ కాళహస్తి దేవస్థాన సంబంధించిన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, దేవస్థానానికి వచ్చే భక్తులు ఎయిర్ పోర్ట్ నుండే ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకుని నేరుగా దేవస్థానానికి వచ్చి రాహు కేతువు నిర్వహించుకునే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలియజేశారు. రాహు కేతు పూజలు రోజుకి 50,000 పెరిగే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని, డోనర్స్‌తోపాటు సెలబ్రేటిలను తీసుకుని వచ్చి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని, తద్వారా శ్రీకాళహస్తి దేవస్థానం చరిత్ర బ్రహ్మం మహాశివరాత్రి ఎంత అద్భుతంగా నిర్వహిస్తున్నామో దస్దదిశల వ్యాప్తి చెందే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం పరిసర ప్రాంతాలలో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన భవనాలను నిర్మిస్తున్నామని, తద్వారా ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ఇక్కడ మెరుగైన సౌకర్యాలు కలిగించే విధంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానానికి విద్యుత్ బిల్ అధికంగా వస్తుందని, సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి శ్రీకాళహస్తి దేవస్థానం కావలసిన విద్యుత్ సోలార్ ప్లాంట్ ద్వారా అందించే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి దేవస్థానం నందు సెంట్రల్ ఏసి ఏర్పాటు చేసి చల్లటి వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించిన విధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించారు. అత్యంత పురాతనమైన గుడిమల్లం ఆలయం అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు భారతదేశ వ్యాప్తంగా తెలియజేసే విధంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన పత్రికలు మీడియాల ద్వారా ఈ పర్యాయం ప్రచారం నిర్వహించి, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దేశవ్యాప్తంగా తెలియజేసే విధంగా నిర్వహిస్తామన్నారు. పూణేకి చెందిన భక్తులు శ్రీకాళహస్తి ఆలయ పైభా గం పురాతన పద్ధతులతో మరమ్మత్తులు చేయించడం అభినందించదగ్గ విషయం అంటూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, ఏఈవోలు, ఇంజనీ రింగ్ శాఖ సిబ్బంది, వీఆర్వో కార్యాలయ సిబ్బంది, టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి) పథకాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు అదేవిధంగా 18 రకాల ఉద్యాన పంటలతో పాటు 12 రకాల వాణిజ్య పంటలు సాగు చేసి రైతులకు అన్ని విధాలా ప్రభుత్వం అందిస్తున్న సద్వినియోగం చేసుకోవాలని కోరారు అదేవిధంగా రైతులు చిన్న తరహా పరిశ్రమలకు మరియు స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమం లో ఏపీఎంఐపి పిడి బాల సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ ఎ డి కోటేశ్వరరావు, మరియు అన్ని శాఖల అధికారులు, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మునిరత్నం, మాజీ ఎంఎల్సీ గౌనివారి శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సీతాపతి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి, చిన్నికృష్ణ, చలపతి, రామకృష్ణప్ప, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అన్నా క్యాంటీన్ల పనులు పూర్తి కావాల్సిందే

(మొదటి పేజీ తరువాయి) అందరూ టైం ప్రకారం విధులకు హాజరు కావాలని, పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్విమ్స్ కూడలి, న్యూ బాలాజీ కాలని, ముత్యాల రెడ్డి పల్లి, ఇఎస్ఐ హాస్పిటల్ వద్ద గల అన్నా క్యాంటీన్ల వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్ వద్ద గల 5 ఎం.ఎల్.డి మురు గునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. ఇంజినీరింగ్ అధికారులు మురుగునీరు శుద్ధి చేసే విధానాన్ని వివరించారు. అనంతరం వినాయక సాగర్ ను సందర్శించి వాకర్స్ తో మాట్లాడారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ ఈ నెల 5 లోపు అన్నా క్యాంటీన్ల ప్రభుత్వం సూచనల మేరకు అన్ని హంగులతో సిద్ధం చేయాలని, ఇందులో రాజీ పడే ప్రసక్తే లేదని ఆగస్టు 15వ తేది అన్నా క్యాంటీన్లను ప్రారంభిం చడం జరగాలని ఇంజినీరింగ్ అధికారులను హెచ్చరించారు. నగరంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని హెల్త్ అధికారులను ఆదేశించారు. వినాయకసాగర్ లో మరుగుదొడ్ల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. సాగర్ లో పారిశుద్ధ్యం సరిగా లేదని వెంటనే శుభ్రం చేయాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న అన్ని పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డి.ఈ లు మహేష్, శ్రావణి, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు

(మొదటి పేజీ తరువాయి) (గోల్డెన్ టైం) సమాచారం అందించిన, ఆసుపత్రికి తరలించేలా చర్యలు చేపట్టి వ్యక్తి యొక్క ప్రాణాలు కాపాడిన వ్యక్తికి ప్రశంసా పత్రంతో పాటు రూ. 5000 నగదు బహుమానంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రమాదకర మలుపుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా రవాణా అధికారి ఆదినారా యణ, పి డి నేషనల్ హై వే తిరుపతి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీహరి, రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గం కదలండి ...సమస్యలపై సమరశంఖం పూరించండి: ఏఐటియుసి

పుత్తూరు డివిజన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా కె.హేమావతి, కె.గోపిలు ఎన్నిక

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు డివిజన్ ఏఐటియుసి జనరల్ బాడీ సమావేశం అంబేద్కర్ భవన్లో జరిగింది ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఏఐటియుసి అధ్యక్ష కార్య దర్శులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి కె రాధాకృష్ణ లు హాజరై ప్రసంగిం చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను శరవేగంగా అమలువరు స్తున్నారని. అందువల్ల కార్మిక వర్గానికి నష్టం జరుగుతూ పెట్టుబడిదారులకు లాభాలు గడిస్తున్నారని భారత పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టీల బలం తగ్గిన తర్వాత ప్రజల పక్షాన కార్మికుల పక్షాన మాట్లాడేది కరువైందని. అందరూ పెట్టుబడిదారులు నేరుగా వెళ్లి పార్లమెంటులో కూర్చున్నారని అందువల్ల పార్లమెంటులో చట్టాలు పేదలకు కార్మికులకు అనుకూలంగా కాక కార్మిక వ్యతిరేక విధానాలు ఆమోదింప బడడం జరిగిందని అందుకు వ్యతిరేకంగా ఏ ఐ టి యు సి నాయకత్వంలో పెద్ద ఎత్తున రానున్న కాలంలో కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భావన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం పునరుద్ధరణకై. విశాఖ ఉక్కును ప్రైవేట్ పరం కాకుండా కాపాడుకోవడం కోసం కనీస వేతనాల అమ లుకై. ఉద్యోగ సామాజిక భద్రతకై. సంక్షేమ చట్టాలకై. ఏఐటీయూసీ జాతీయ సమ్మేళనాలు విశాఖపట్నంలో జరుగుతు న్నాయని అక్కడ పెద్ద ఎత్తున కార్యక్రమాలను రూపొందించ బోతుందని అందులో కార్మిక వర్గం పెద్ద ఎత్తున కదిలి రావాలని కార్యక్రమాలలో పాల్గొ నాలని వారు పిలుపుని చ్చారు ఈ సందర్భం గా ఏఐటీయుసి పుత్తూరు డివిజన్ సమితి ఏర్పాటు చేయడం జరిగింది ఏఐటీయుసి పుత్తూరు డివిజన్ సమితి అధ్యక్షు ు కార్యదర్శులుగా కె హేమావతి కె గోపి లు ఎన్నిక 25 మందితో డివిజన్ సమితిఏర్పాటు ు 13 కార్యదర్శి వర్గ సభ్యులుగా ఎన్నిక గౌరవ అధ్యక్షులుగా డి మహేష్ అధ్యక్షురాలుగా కె హేమావతి ప్రధాన కార్యదర్శిగా కే.గోపి ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, మారెమ్మ ,ధనలక్ష్మీ., సుబ్రమణి, ఇందిర, శరవణ. సహాయ కార్యదర్శులుగా కైలాసం, శీను, రాకేష్ , గిరి, తులసి,. రమణమ్మ., రమేష్ కోశాధికారిగా గణేష్. కౌన్సిల్సభ్యులుగా–కృష్ణారెడ్డి.. కోదం దపాణి రవి. సరిత. సెల్వరాజ్. ఆచారి.నీలావతి. రమేష్, తదితరులు ఎన్నికయ్యారు కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

ఇంటి వద్దకే ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

- లబ్ధిదారులు ఇంటివద్దే ఉండండి

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని లబ్ధిదారులకు ఆగస్ట్ 1 వ తేదీన ఉదయం 5 గంటల నుంచే ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయనున్నామని, అందరూ అందుబాటులో ఉండాలని కమిషనర్ నారపు రెడ్డి మౌర్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 102 సచివాలయాల పరిధిలో 19191 మంది లబ్ధిదారులకు 8.29 కోట్ల రూపాయల పెన్షన్లను ఆగస్ట్ 1 వ తేదీ గురువారం ఉదయం 5 గంటల నుండి మీ ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తామని తెలిపారు. లబ్ధిదారులు అందరూ మీ ఇంటివద్దే అందుబాటులో ఉండాలని కమిషనర్ ఆ ప్రకటనలో తెలిపారు. ఈ సచివాలయ సిబ్బందికి, అధికారులను ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

విద్య జీవితాలనే మార్చేస్తుంది

- చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

విశాలాంధ్ర -చిత్తూరు : విద్య జీవితాల నే మార్చేస్తుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చెప్పారు. బుధవారం చిత్తూరు నగరంలోని సావిత్రమ్మ డిగ్రీ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణతో లక్ష్యాలను సాధించాలన్న దృక్పథంతో విద్యార్థులు ఉండాలన్నారు. అప్పుడే తమ తమ జీవనస్థితిగతులు మారి ఉన్నతంగా స్థిరపడతారన్నారు. ప్రతి ఒక్కరు లక్ష్యాలు ఎంచుకొని ఆ దిశగా చదువును కొనసాగించాలన్నారు. ప్రస్తుతం ప్రపంచ దేశాలు మన దేశం వైపు చూస్తున్నాయని ఇందుకు ప్రధాన కారణం ప్రధాని మోదీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేనని చెప్పారు.రాజధాని లేని మన రాష్ట్రానికి అమరావతిని కార్యరూపం లోకి తీసుకురావడానికి ముఖ్య మంత్రి శ్రమిస్తున్నారని తెలిపారు. మూడుసార్లు దేశాన్ని పరిపాలించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ గారికే దక్కుతుందన్నారు. విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినులు ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వెంకటేష్ చౌదరి, గాంధీ, మాజీ మేయర్ హేమలత కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థినిలు, ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్వీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా “ఫస్ట్ గ్రాడ్యుయేషన్ డే”

విశాలాంధ్ర – తిరుపతి : కరకంబాడి మార్గంలోని ఎస్వీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో “ఫస్ట్ గ్రాడ్యుయే షన్ డే “ వేడుకలు ఎంతో ఘనంగా బుధవారం నిర్వహిం చారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ ఉప కులపతి ప్రొఫెసర్ హెచ్ సుదర్శన్ రావు, అఖిల భారత సాంకేతిక విద్యా మండలి చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్, కలికిరి జేఎన్టీయే యూ ఉప కులపతి ప్రొఫెసర్ ఎం. వెంకటేశ్వరరావు హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జేఎన్టీయూఏ ఉప కులపతి ప్రొఫెసర్ హెచ్ సుదర్శన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాలలో రాణించడంతో పాటు ప్రస్తుత పోటీ వాతావ రణంలో నిలదొక్కుకో వాలంటే నిరంతర సాధన , నైపుణ్య ఆశక్యత, సృజనాత్మకత లాంటి అంశాలలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చవలయునని అభిప్రాయ పడ్డారు. పారిశ్రామిక రంగాలలో ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అఖిల భారత సాంకేతిక విద్యా మండలి చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డాక్టర్ బుద్ధ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచం లో విద్యార్థులకు ఉన్న గౌరవం మరియు ప్రతిష్ఠ ఇంకెవరికి ఉండదు అని చెప్పారు.అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఎల్లప్పుడు ఉపాధి , ఉద్యోగ ,స్కిల్ ఓరియెంటెడ్ వృత్తి విద్యా కోర్స్ లను విద్యార్థులకు అందజేస్తూ , ఎప్పటికప్పుడు ఈ పోటీ ప్రపంచం లో మన భారత విద్యార్థుల కోసం నూతనం గా ఆలోచిస్తూ, లేటెస్ట్ టెక్నాలజీస్ కి అనుగుణంగా మార్పులు చేస్తూ ఎడ్యుకేషన్ సిస్టం ని అప్డేట్ చేస్తూ ముందుకు వెళ్తు ఉందని ఉద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో పాల్గొ న్న కళాశాల చైర్మన్ ఏ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం, సెక్రటరీ ప్రదీప్ అంబవరం మాట్లాడుతూ తమ విద్యార్థులు దేశ విదేశాలలో రాణించి ఎ స్వీ కాలేజ్ ఆఫ్ ఇంజనీ రింగ్ కళాశాల కీర్తి పతాకాన్నిఎగురవేయాలని అభిలషించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాల వార్షిక నివేదికను సభకు వివరించారు.ఇటు జేఎన్టీయూ పరిధిలోనే కాకుండా దేశ వ్యాప్తంగా టాప్ వంద కాలేజీల్లోకూడా చోటు దక్కించు కోవడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. విద్యార్థులు తాము ఎంచుకున్న రంగాలలో రాణించడంతో పాటు ప్రస్తుత పోటీ వాతావర ణంలో నిలదొక్కుకో వాలంటే నిరంతర సాధన , నైపుణ్య ఆశక్యత, సృజనాత్మకత లాంటి అంశాలలో పత్యేక శ్రద్ధ కనపర్చవలయునని అభిలషించారు. అనంతరం ముఖ్య అతిథుల చేతుల మీదుగా బీటెక్ పూర్తి చేసుకున్న 850 మంది విద్యార్థులకు బీటెక్ డిగ్రీ పట్టాలు మరియు ఏడ మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేశారు. ఈ కార్య క్రమానికి వివిధ విభాగాధిపతుల , డీన్స్, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొని తమ ఆనందాన్ని విద్యార్థులతో పంచుకుం టూ ఈ మొదటి గ్రాడ్యుయేషన్ డే ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

ఘనంగా పదవి విరమణ మహోత్సవ వేడుక

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉర్దూ హైస్కూల్లో హెచ్ఎం గా పని చేస్తున్న చలపతి సార్ బుధవారం పదవీ విరమణ చెందడంతో పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా పదవి విరమణ మహోత్సవ వేడుకను పాఠశాల నందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో పనిచేసి ఎందరో విద్యార్థులకు విద్యాభ్యాసం నేర్పించిన మన చలపతి సార్ పదవి విరమణ కావడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆయనతో విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో రాణించడం చాలా సంతోషంగా ఉందన్నారు అనంతరం సహచర ఉపాధ్యా యులు ఆయనతో విద్యాబుద్ధులు నేర్పుకున్న విద్యార్థులు స్నేహితులు బంధువులు ఆయ నను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది ఈ సందర్భంగా చలపతి సార్ మాట్లాడుతూ నా ఆహ్వానాన్ని మన్నించి ఈ కార్యక్రమానికి వచ్చి నన్ను సన్మానించిన అందరికీ ధన్యవా దాలు తెలుపుతున్నాను.

తాగునీరు అందించండి

- ఖాళీ బిందెలతో మహిళల నిరసన

విశాలాంధ్ర - పుంగనూరు: మండల పరిధిలోని గూడూరుపల్లి సమీపన నిరుపేదలకు ఏర్పాటుచేసిన గృహ సముదాయాలు టీడుకో గృహాల వద్ద గత 15 రోజులుగా త్రాగునీరు రావట్లేదని ఆ ఇండ్లకు సంబంధించిన మహిళలు బుధవారం రోజున అనంతపురం చెన్నై హైవే రోడ్డుపై ఖాళీ బిందెలతో నిరసన తెలుపడం ఈ సందర్భంగా మహిళలు మాట్లాడు తూ మున్సిపల్ అధికారులకు పదేపదే మొరపెట్టుకున్నప్పటికీ ఏ అధికారి మా వైపు చూడలే దన్నారు. నీళు 15 రోజులుగా రాకపోవడంతో స్కూలు వెళ్లే విద్యార్థులు గాని పనులకు వెళ్లే కూలీలు గాని తీవ్ర ఇబ్బంది పడుతున్నారు అన్నారు ఇప్పటికైనా సమంత అధికారులు స్పందించి వెంటనే మాకు త్రాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

భూ కబ్జాపై పలమనేరు ఆర్డిఓ విచారణ

విశాలాంధ్ర - పుంగనూరు : పట్టణంలోని ప్రైవేటు బస్టాండ్ సమీపన తన స్థలాన్ని కొంత మంది కబ్జా చేశారని ఒక మహిళ రాష్ట్ర రెవిన్యూ ప్రిన్సిపల్ ప్రధాన కార్యదర్శి సిసోడియాకు మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో దీనిపై విచారణ జరపాలని సిసోడియా పలమనేర్ ఆర్డి ఓ మనోజ్ రెడ్డికి సూచించడంతో ఆయన బుధ వారం రోజున పట్టణంలో కబ్జాకు గురి అయిన ఆ ప్రాంతానికి వచ్చి విచారణ జరపడం జరిగింది స్థల యజమాని తమకున్న డాక్యుమెంట్లను కోర్టు ఆర్డర్స్ ను మనోజ్ రెడ్డికి సమర్పించడం జరిగింది దీనితో దీనిపై పూర్తి విచారణ జరిపి సంబంధిత స్థల యజమానికి అప్పగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ బందోబస్తు నడుమ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు కమిషనర్ నరసింహప్రసాద్ రెడ్డి నెలవారి కౌన్సిల్ సమావేశాన్ని బుధవారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. వైయస్సార్ పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు 13 మంది టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే టిడిపి ఇన్చార్జ్ చలా రామచంద్రారెడ్డిని కలిసి టిడిపికి మద్దతు తెలపడం జరిగింది దీనితో టిడిపి నాయకులు మున్సిపల్ కార్యాలయానికి చేరుకోగా కౌన్సిల్ సమావేశంలో ఘర్షణలు జరుగుతాయని ఉద్దేశంతో అర్బన్ సీఐ జయ కుమార్ నాయక్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఈ 13 మంది సభ్యులు మినహా వైఎస్ఆర్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు ఎవరు ఈ సమావేశానికి రాకపోవడంతో ఎలాంటి ఘర్షణ చోటు చేసుకోలేదు హాజరైన 13 మంది తోనే మున్సిపల్ చైర్మన్ హలీం భాష కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ నిర్వహణలో అజెండాలో పెట్టిన అన్ని అంశాలు కౌన్సిలర్ రామకృష్ణంరాజు ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నామని తెలిపారు టిడిపి పార్టీ అధికారంలోకి రావడంతో నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో పుంగనూరుని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు అంతేగాక మున్సిపల్ చెల్లించవలసిన టెండర్ బకాయిలను అధికారులు చేయాలని కోరారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుంగనూరు ప్రాంతం గతంలో ఎప్పుడు అభివృద్ధి చెందలేదు అన్నారు గత ఐదేళ్లలో పొంగునూరుని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం జరిగిందని అదే రీతిలో నారా చంద్రబాబునాయుడు ఆశీస్సులతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకొని ప్రజలకు అండగా నిలుదామని ఆయన పేర్కొన్నారు కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సభ్యులు తెలిపిన అన్ని అంశాలను నమోదు చేసుకుని వాటి పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు.

మానవ అక్రమ రవాణా నుండి ప్రతి చిన్నారినీ కాపాడుకుందాం

- ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హైమావతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మానవ అక్రమ రవాణా నుండి ప్రతి చిన్నారినీ కాపాడుకుందామని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ హైమావతి పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది జూలై 30వ తేదీన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినాన్ని పురస్కరించుకుని, క్రై - చైల్డ్ రైట్స్ అండ్ యు, ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆంధ్రప్రదేశ్‌లో బాలల అక్రమ రవాణా సమస్య తీవ్రతపై అవగాహన కల్పిస్తున్నారు. బాలల అక్రమ రవాణాను అరికట్టటానికి అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నారు. దోపిడిని ఆపడం, అందరినీ చదివిద్దాం, సాధికారత సాదిద్దాం అనేది ఈ ఏడాది మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం థీమ్‌గా ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. భారతదేశంలో మానవ అక్రమ రవాణా బాధితుల్లో చిన్నారుల సంఖ్య చాలా అధికంగా ఉంటోందని, మానవ అక్రమ రవాణా అనేది ఒక "కనిపించని" నేర కార్యకలాపమని పరిగణిస్తారని, అసలు ట్రాఫికింగ్ కేసుల వాస్తవ విస్తృతి ఎంతగా ఉందనేది తెలియటం లేదు. ఈ నేపథ్యంలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు జూలై 29 నుంచి 31 వరకు చేపట్టారు. ఇందులో బాగంగా ప్రగతి సిబ్బంది ఆర్ మల్లవరం జడ్. పి హై స్కూల్, గుతివారిపల్లి జడ్. పి హై స్కూల్ నందు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటుచేసి పిల్లలకు అక్రమరవాణా గురించి చెప్పి, వాటి నుండి తమను తాము ఎలా రక్షించుకోవాలో తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైసర్ హైమావతి మాట్లాడుతూ "చైల్డ్ ట్రాఫికింగ్ అనేది ఒక జుగుప్సాకరమైన నేరం. చిన్నారుల బాల్యాన్ని, వారి భవిష్యత్తును ఇది కాలరాస్తుందని చెప్పారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినం సందర్భంగా ఈ దారుణానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి చిన్నారి భద్రతను, శ్రేయస్సును బలోపేతం చేయాలని మేం కోరుతున్నాం" అని పిలుపునిచ్చారు. ఎం.ఎస్.కె వనజాక్షి మాట్లాడుతూ "ఒక సమాజంగా, ఈ సంక్షోభం తీవ్రతను గుర్తించడం, మన పిల్లలను దోపిడీ నుంచి, హింస నుంచి రక్షించడానికి మనమంతా చేతులు కలపడం అత్యవసరం" పేర్కొన్నారు. పిల్లలకు మనకు అందుబాటులో ఉండే చట్టాల గురించి, టోల్ ఫ్రీ నంబర్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సిబ్బంది, స్కూల్ సిబ్బంది, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ మెంబెర్స్, అంగన్వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడదాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - చిత్తూరు : పర్యావరణాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. బుధవారంచిత్తూరు నగరపాలక సంస్థ కార్యాలయం నందు ఏడిఎం ఎస్ బైక్స్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ బైక్ ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు.పర్యావరణ కాలుష్య నియంత్రణకు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ఏడిఎం ఎస్ బైక్స్ సంస్థ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ వాహన ర్యాలీని ప్రారంభించి నగరం నలుమూల నుంచి ఎలక్ట్రిక్ వాహనాలలో వచ్చిన వారితో ఎన్.పి. సావిత్రమ్మ కళాశాల వరకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ చిత్తూరు నగరంలో వాతా వరణ కాలు ష్యాన్ని నివారించడానికి, కాలుష్య రహిత నగరాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ బైక్ లను వాడాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎలక్ట్రిక్ వాహన దారుల, సంస్థ మేనేజర్, ప్రతినిధులు, ఉమ్మడి పార్టీల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఇ.ఓ.శ్యామలరావును గౌరవపూర్వకంగా కలసిన ఎస్వీయూ అధికారులు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయు డు , తి.తి.దే కార్యనిర్వహణాధికారి జె. శ్యామలరావు ని గౌరవపూ ర్వకంగా కలిశారు. గతంలో ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిగా వున్నపుడు యస్వీయూతో తనకు గల అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. యస్వీయూ అధికారులు తి.తి.దే. నుంచి రావల సిన నిధులగురించి ప్రస్తావించగా వారు సానుకూలంగా స్పందిం చారు. యస్వీయూ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలందిస్తామని ఇ. ఓ. తెలియజేశారు.

2న డయల్ యువర్ ఈవో

విశాలాంధ్ర - తిరుపతి : డయల్ యువర్ ఈవో కార్యక్రమం ఆగ ష్టు 2వ తేదీ శుక్రవారం ఉదయం 9 నుండి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది.ఈ కార్యక్ర మంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టిటిడి ఈవో జె.శ్యామల రావుకి ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.

సంచలన తీర్పు దిశగా రామచంద్ర యాదవ్ పిటిషన్

టీడీపీ అభ్యర్థికీ హైకోర్టు నోటీసులు - పెద్దిరెడ్డి అనర్హత పిటిషన్‌లో విచారణ వేగవంతం - ఆగస్టు 6కి వాయిదా

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు ఎమ్మెల్యేగా గెలిచిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తన ఎన్నికల అఫడవిట్ లో పేర్కొనని ఆస్తులపై విచారణ చేసి, అతన్ని అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ బీసీ యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ వేసిన పిటిషన్‌లో విచారణ వేగం పుంజుకుంది.. బుధవారం ఈ పిటిషన్ పై విచారణ జరిగింది.. కేసులో పట్టు బిగించేందుకు పిటిషనర్ తరపున సీనియర్ కౌన్సెల్ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ బార్ కౌన్సెల్ అధ్యక్షులు వైవీ రవి ప్రసాద్ గారు వాదనలు వినిపించారు.. గత విచారణ సందర్భంగా పుంగనూరు టీడీపీ అభ్యర్థికి కూడా ఇంప్లీడ్ పిటిషన్ వేయాలని న్యాయమూర్తి మౌఖికంగా ఆదేశించినా.. టీడీపీ నుండి స్పందన రాలేదు. దీంతో ఈరోజు కూడా న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికల ఫలితాల్లో రెండో స్థానంలో నిలిచిన అభ్యర్థి ఇంప్లీడ్ అవ్వలేదు, అతనికి నోటీసులు జారీ చేస్తాం" అని వ్యాఖ్యలు చేసారు.. దీనిపై న్యాయవాది స్పందిస్తూ "రెండో స్థానంలో ఉన్న అభ్యర్థి ఇంప్లీడ్ అవ్వకపోయినా సెక్షన్ 82(2) ప్రకారం పిటిషనర్ కూడా అభ్యర్థిగా ఉన్నందున విచారణ కొనసాగిం చవచ్చు అని పేర్కొన్నారు.. దీనిపై న్యాయమూర్తి ఏకీభవిస్తూ చెప్పి విచారణను ఆగష్టు 6వ తేదీకి వాయిదా వేశారు.. పెద్దిరెడ్డి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు..! ఈ కేసు విచారణ వేగంగా జరుగుతుంది. సాధారణంగా ఎన్నికల కేసుల్లో విచారణ నెమ్మదిగా ఉంటుంది, వాయిదాలు కూడా సుధీర్ఘంగా ఉంటాయి. కానీ ఈ కేసులో మాత్రం వాయిదాలు స్వల్పంగా ఉండడం, అన్నీ రకాల ఆధారాలు కోర్టు ముందుంచడం, పిటిషనర్ తరపున బలమైన వాదనలు వినిపిస్తుండడంతో కోర్టు నుండి సంచలన తీర్పు రావచ్చు అని న్యాయ నిపుణులు భావిస్తు న్నారు. పెద్దిరెడ్డి అక్రమాలు, అరాచకాలపై గత కొన్నేళ్లుగా పోరాడుతున్న రామచంద్ర యాదవ్ ఈ పిటిషన్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకున్నారు.. అన్ని రకాల ఆధారాలు, పత్రాలు, సాక్ష్యాలు సేకరించి.. ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం చిక్కకుండా పూర్తి వివరాలతో కోర్టుకి వెల్లారు.. దీంతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఉచ్చు బిగుస్తోంది..

క్లాప్ ఆటో డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి

- కార్మికశాఖ అధికారికి ఏఐటీయూసీ వినతి

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగర పాలక సంస్థ పారిశుద్ధ్యం విభాగంలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడానికి నగరపాలక సంస్థ పారిశుద్ధ్యం విభాగంలో రెడ్డి ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీ ద్వారా టెండర్ తీసుకొని 12 మంది క్లాప్ ఆటో డ్రైవర్లు విధులు నిర్వహిస్తు ఇంటింటా చెత్త సేకరిస్తున్న 2023 సెప్టెంబర్ నెల నుండి 2024 జూలై నెల వరకు 10 నెలలు జీతాలు రెడ్డి ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీ యాజమాన్యం చెల్లించకపోవడాన్ని ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు యస్ నాగరాజు తీవ్రంగా ధ్వియపట్టారు క్లాప్ ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడడం కాకుండా వారి కుటుంబాలను కూడా వస్తువులతో ఉంచి ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .గత 10 నెలలుగా జీతాలు రావడం లేదని నగరపాలక సంస్థ కమిషనర్ కు ,హెల్త్ ఆఫీసర్ కు తెలియజేసినప్పటికీ పెండింగ్ జీతాలు తీసి ఇవ్వడానికి ప్రయత్నించకపోగా పని మాత్రం చేయండి అని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. నగరపాలక సంస్థ పారిశుద్ధ విభాగంలో పనిచేస్తున్నందున అధికారులు కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు .ప్రతినెల జీతాలు సక్రమంగా చెల్లించకుండా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు చట్టం ప్రకారం ప్రతి కార్మికునికి పీఎఫ్ ,ఈఎస్ఐ లను కార్మికులకు కాంట్రా క్టుకు చెల్లిస్తున్న బిల్లులో మినహాయింపు చేసి అధికారులు కాంట్రాక్టుకు బిల్లు మంజూరు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకో కపోవడం అన్యాయం అన్నారు .ఇప్పటికైనా కార్మికులకు ప్రతి నెల జీతం చెల్లించకుండా పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయకుండా ఉన్నటువంటి రెడ్డి ఎంటర్ప్రైజెస్ ఏజెన్సీని రద్దు చేయాలని అధికారులు డిమాండ్ చేశారు అనంతరం చిత్తూరు జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ ఓంకార్ జోక్యం చేసుకొని క్లాప్ ఆటో డ్రైవర్లకు 10 నెలల జీతాలు ఏజెన్సీ నుండి మంజూరయ్యే విధంగా చర్యలు తీసుకొని కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవ సలహాదారులు కే.మణి, నాయకులు పి .రఘు , క్లాప్ ఆటో డ్రైవర్లు నవీన్ ,సంతోష్ ,సుధాకర్ ,పవన్, రమేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవ చేయడం మహద్భాగ్యం

- టిడిపి బిసి నాయకులు

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: విశ్వంలోని ప్రతి జీవికి మరొక జీవితో అవసరం ఏర్పడుతుందని, అలాంటి సందర్భాలలో సామాజిక సేవ చేయడం మహద్భాగ్యం అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు పేర్కొన్నారు.నిస్వార్థ సమాజ సేవ చేసినందుకు గుర్తింపుగా తమిళనాడు ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి గౌరవ డాక్టరేట్ పురస్కారం అందుకున్న సంఘ సేవకులు వై. కోటేశ్వర బాబును ఈరోజు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ కోటేశ్వరరావు శ్రీకాళహస్తి పరిసర ప్రాంతంలో గల ఎంతో మంది ఆర్తులకు ఆపన్న హస్తం అందించి ఆదుకోవడం స్ఫూర్తిదాయకం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు, నెమళ్ళూరు బుజ్జి, కోట చంద్రశేఖర్, చింతగింజల సునీల్, సయ్యద్ చాంద్ బాషా, భీమాల భాస్కర్ ముదిరాజ్, కృష్ణమూర్తి, శివ, రమేష్, వెంకటస్వామి, ఆదిల్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సిఓసి నిర్మాణపనులను వేగవంతం చేయండి : కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం స్థానంలో నూతనంగా నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ నిర్మాణ పనులను తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య ఐఏఎస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లకు, ఏఈకామ్ ప్రతినిధులకు, ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సమన్వయంతో పనులు వేగవంతం చేసి మరో ఆరు నెలలోపు భవన నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. ఈ భవనం పూర్తి అయితే మునిసిపల్ కార్పొరేషన్ కి నూతన కార్యాలయం రావడమే కాకుండా, కమాండ్ కంట్రోల్ సేవలు కూడా ప్రజలకి అందుబాటులోకి వస్తాయని, పనులు ఆలస్యంపై స్పందిస్తూ నిర్మాణ కార్మికుల సంఖ్యను పెంచడంతో బాటు అధునాతన భవన నిర్మాణ పరికరాలను వినియోగించాలన్నారు. స్లాబ్ వర్కులన్ని పూర్తి చేసి, ఏ ఫ్లోర్ కి ఆ ఫ్లోర్లలో చేపట్టాల్సిన పనులను పూర్తి చేసుకుంటూ రావాలన్నారు. ఇకపై పనులు ఆలస్యమయితే తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ నారపురెడ్డి మౌర్య ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఏయికామ్ ప్రతినిధి భాలాజీ, నిర్మాణ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

నగరంలో కరపత్రాల కలకలం

విశాలాంధ్ర -చిత్తూరు : నగరపాలక సంస్థ కమిషనర్ అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు బుధవారం చిత్తూరు నగరంలో కరపత్రాలు హల్ చల్ చేశాయి. ఈ కరపత్రాలను నగరంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలకు చేరవేశారు. అలాగే ప్రధాన కూడళ్ల వద్ద భారీగా చల్లడం జరిగింది. నగర కమిషనర్ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతూ విలాసవంతమైన జీవితానికి నగరపాలక సంస్థ నిధులను దుర్వినియోగం చేస్తున్నట్లు కరపత్రాల్లో ప్రచురించారు. ఈ కరపత్రాలు వ్యవహారం చిత్తూరు నగరంలో చర్చనీయాంశం మారింది.

14 లోపు పిల్లలు బడిలో ఉండాలి: డిఆర్ఓ

నేటి నుండి జిల్లాలో బాల కార్మికుల నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో బాల కార్మికులను నిర్మూలిం చడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వ యంతో పని చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి బి.పుల్లయ్య తెలిపారు.బుధవారం డిఆర్ఓ చాంబర్ నందు జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ ఓం కార్ రావ్ తో కలిసి జిల్లాలో బాల కార్మికుల నిర్మూలన పై ఆగస్టు 1 నుండి 31 వరకు జిల్లాలో నిర్వహించే ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమా నికి సంబంధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం డి ఆర్ ఓ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో బాల కార్మికులు అనేది లేకుండా చేయడానికి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సభ్యులు సమన్వ యంతో పని జిల్లాను బాల కార్మికుల రహిత గాచేయాలన్నారు. 2020 సంవత్సరం నుండి 2024 జులై 31 వరకు జిల్లాలో 63 మంది బాల కార్మికుల ను గుర్తించి వీరిని బడి లో చేర్పించడం జరిగిందని, రూ.124549 వసూలు చేసి 47 మంది పిల్లలకు ఇప్పించడం జరిగిందన్నారు. బాల కార్మికుల ను విముక్తి కలిగించిన వారు అందరూ బడికి వెల్లుతున్నారా లేదని మళ్లీ ఒక్కసారి సంబందితా అధికారులు పరిశీలించాలన్నారు.14 సంవత్సరాల లోపు పిల్లలు అందరూ బడిలో ఉండాలని పనిలో కాదన్నారు. జిల్లాలో ఆగస్ట్1 నుండి 31 వరకు జిల్లాలో బాల కార్మికుల నిర్మూల న కు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. ఎక్కడైనా బాల పనిచేస్తుంటే వారిని ఆ పని నుండి విముక్తులు చేసి వారిని పాఠశాలలో చేర్పించాలని సంబంధించిన అధికారుల ను ఆదేశించారు. బాలలను పనిలోకి పంపించడం నేరమవుతుం దని,బాలలను బడికి పంపించాలని వారి తల్లిదండ్రులకు అవగాహన కలిగించాల న్నారు. ప్రభుత్వాలు పిల్లల చదువు కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తుందన్న విషయాన్ని పిల్లల తల్లిదండ్రుల కు అవగాహన కలిగించాలన్నారు. ఎక్కడైనా పనిలో ఉంటే ఆ బాలలను బడి లో చేర్పించాలన్నారు. ఎవ్వరైనా 14 సంవ త్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే అలాంటి యజమాన్యం పై క్రిమినల్ కేసు తోపాటు జరిమానా విధించడం, కఠినమైన చర్యలు తీసుకుంటామ న్నారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తుం టే వారికి సంబంధించి 1098 కాల్ చేసితెలియజేయాలన్నారు. ఆగస్టు 1 నుండి ఆగస్టు 31 వరకు జిల్లాలో ను మండల స్థాయిలో తహశీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఐసిడిఎస్,పోలీస్,మెడికల్ శాఖలదికారులు, సమన్వయం చేసుకొని మండల స్థాయిలో కూడా బాల కార్మిక నిర్మూలనపై క్షేత్రస్థాయిలో పర్యటించి,బాల కార్మికుల ను,బడి మానివేసిన పిల్లలను గుర్తించి బడి లో చేర్పించాలన్నారు.ఈ సమావేశం జిల్లా విద్య శాఖ అధికారి దేవరాజులు, సహాయ కార్మిక అధికారి మధు బాబు, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ నాగమణి, పిల్ల సంరక్షణ అధికారి శివ, తదితరులు పాల్గొన్నారు.

ఇంకా అందని పచ్చిరొట్ల విత్తనాలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని పోలిరెడ్డిపాళెం,తల్లంపాడు,తదితర గ్రామ రైతు భరోసా కేంద్రాలలో రైతులకు ఇంతవరకు పచ్చిరొట్ల విత్తనాలు అందలేదని పలువురు రైతులు ఆందోళన చేస్తున్నారు.మెట్ట ప్రాంత రైతులు వరిసాగుకు ముందుగా పచ్చిరొట్ల విత్తనాలు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. అయితే ప్రభుత్వం రాయితీలలో అందించే పచ్చిరొట్ల విత్తనాలు రాకపోవడంతో పలువురు రైతులు ఆందోళన చేస్తున్నారు.ఇప్పటికైనా సంబందిత అధికారులు పట్టించుకోవాలని పలువురు కొరుతున్నారు.

జనుమ,పిల్లిపెసర విత్తనాలు ఇంకా లేన్నట్లేనా...: ప్రభుత్వం ప్రతి ఏటా రైతులకు సబ్సిడీల్లో అందించే పచ్చిరొట్ల విత్తనాలలో ఈ సారి జీలగలు తప్పా ఇంకా ఏ రకాలు ఇవ్వకపోడంతో అన్నదాతలు దిగ్గాలు పడ్డారు.ప్రతి ఏటా రాయితీలో అందించే జీలగలు, జను ములు,పిల్లిపెసర రకాలలో ఈ సారి జీలగలు మాత్రమే రైతులకు అక్కడ అక్కడ అందించారు.ఈ జీలగలు కూడా పూర్తి స్థాయిలో రైతు లకు అందించలేదని పలువరు అంటున్నారు. మిగితా ఏ రకమైనా విత్తనాలు ఇవ్వలేదు.ఇప్పటికే గ్రామాల్లో పచ్చిరొట్ల పంటలు వేశారు.

నేటి నుంచి జానపద మాసోత్సవ సంబరాలు

విశాలాంధ్ర -చిత్తూరు : జానపద సంస్కృతి సాంప్రదాయా లను నేటి తరానికి అందించడానికి మన సంస్కృతి కళా సంస్థ ఆధ్వర్యంలో జానపద మాసోత్సవ సంబరాలను నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు సహదేవ నాయుడు తెలిపారు. బుధవారం చిత్తూరు నగరంలో సంస్థ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 22న ప్రపంచ జానపద దినోత్సవ పురస్కరించుకుని ఈనెల ఆఖరి వరకు జానపద మాసోత్సవం బరాలను చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య రాయచో టి, కడప ,ఒంగోలు జిల్లాలలో జానపద గీతాలాపన కార్యక్రమం ఆయా జిల్లాలలోని స్థానిక గాయని గాయకులు,కళాకారులచే వివిధ వేదికల ద్వారా పరిచయ పాటల కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.ఈ కార్యక్రమం విజయవంతతానికి సంస్థ కార్యవర్గ సభ్యులు, ఆయా జిల్లాలలోని స్థానిక గాయని గాయకులు, కళాకారుల సహకారంతో సమన్వయంతో విజయవంతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో సంస్థ కార్యదర్శి కలకట రెడ్డెప్ప గౌరవ సలహాదారులు. డాక్టర్ వల్లేరు హరి నాయుడు,మనోహర్ కార్యవర్గ సభ్యులు రాజశేఖర్ ,పూసల నరసింహులు,అనంత కుమార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

కలుషిత ఆహారం తిని...

అనారోగ్యం అంటూ కలకలం

విశాలాంధ్ర- సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని ఆల్ సీరియస్ హోటల్ నందు బుధవారం కోళ్ల మిట్టకి చెందిన రాజేశ్వరి హోటల్లో బిర్యానీ పార్సిల్ చేసుకొని ఇంటికి వెళ్లి పిల్లలకు తినిపిం చగా తినిన పది నిమిషాలకే వామిటింగు మోషన్స్ ఫుడ్ పాయిజన్ అయిందని బాధ్యతరాలు సూళ్లూరుపేట మున్సిపల్ అధికారులకు సమాచారం తెలిపారు. సమాచారం అందుకున్న మున్సిపల్ అధికారులు తన సిబ్బందితో హోటల్ దగ్గరకు వెళ్లి సమాచారం అడిగి తెలుసుకున్నారు. హోటల్ సిబ్బంది సరైన సమాచారం ఇవ్వకపోవడంతో మున్సిపల్ అధికారులు హోటల్ ని మూసివేసి తాళాలు వేశారు. బాధ్యతరాలు ఇక్కడ ఫుడ్ తినడం వల్ల తమ పిల్లలకు ఫుడ్ పాయిజన్ అయిందని బోరను విలపించింది, ఇది చూసిన చుట్టుపక్క ప్రజలు హోటల్లో ముందు రోజుల్లో నిల్వ ఉంచిన మాంసాన్ని, మరసటి రోజు వేడి చేసి విక్రయిస్తున్నారని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని దీనికి సంబంధించిన అధికారులు నామమాత్ర తనిఖీలు చేస్తూ మమ అనిపించుకుంటూ ఉన్నారని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి సంబంధించిన అధికారులు ఇకనైనా స్పందించి ఇలాంటివి మళ్ల పునరావృతం కాకుండా హోటల్లో యాజమా న్యాన్నిపై కఠిన చర్యలు చేపట్టాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాగా మరిగిన నూనె బిర్యానీలుకు, చికెన్ ఫ్రై లకు వాడుతున్నారని అలా మరిగిన నూనె వాడ డం వల్ల క్యాన్సర్ బారిన పడతారని పేట ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ హోటల్ పై సులూరుపేట ఆర్డిఓ చంద్రముని, తాసిల్దార్ గోపాలకృష్ణ తన సిబ్బందితో గతంలో కూడా దాడి చేసి నిల్వ ఉంచిన మాంసాన్ని, నల్లగా మరిగిన నూనెను చెత్తకుప్పలో వడవేసి వారి హోటల్ ని మూసివేసిన సంఘటన విధితమే అయినా కూడా హోటల్ యజమానులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నా రంటే దీనిపై సంబంధించిన అధికారుల కఠిన చర్యలు చేపట్టకపోవడమే అంటూ బాధ్యతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా పిఈఎస్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర - కుప్పం: 2024 - పిఈఎస్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ గ్రాడ్యుయేషన్ డే నందు, 15దవ బ్యాచ్ నుండి 100 మంది బి ఎస్సి నర్సింగ్ విద్యార్థులు పట్టాలు పొందారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డా. హేమగిరి కుమారి, ప్రిన్సిపాల్, కడప గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ పాల్గొన్నారు. వారితో పాటు మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కృష్ణరావు, డీన్ ప్రిన్సిపాల్, కుప్పం అధ్యక్షత వహించారు. పిఈఎస్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపాల్ డా. అభిరామి, మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రమణ్య కే పాల్గొన్నారు. డా.అభిరామి నర్సులు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందించడంలో మరియు హెల్త్ సర్వీస్ ఫర్ అల్. అనే విజన్ సాధనలో కీలక పాత్ర పోషిస్తారని ఆమె తెలిపారు. ప్రాథమిక నుండి వృదాపం వరకు ఆరోగ్య సంరక్షణ అందించడంలో నర్సుల ప్రాముఖ్యతను డా. అభిరామి వివరించారు. డా. కే సుబ్రమణ్య, ప్రసంగిస్తూ కొత్త గ్రాడ్యుయేట్లు నిబద్ధత మరియు గౌరవంతో ప్రదర్శించాలని సూచించారు. ముఖ్య అతిథి డా. హేమగిరి కుమారి నర్సింగ్ ప్రొఫెషన్‌లో అంకితభావం మరియు స్వార్థరహిత యొక్క ప్రాముఖ్యతను వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పిఈఎస్ యూనివర్సిటీ ఛాన్సలర్ డా. ఎం ఆర్ దొరెస్వామి నాయుడు పట్టాలు పొందిన విద్యార్థులను మరియు వారి తల్లితండ్రులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మిడిల్ కాలేజ, నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, అధ్యాపకులు, సిబంది అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సొంత నిధులతో రోడ్డు గుంటను పూడ్చిన యువకుడు

విశాలాంధ్ర-తడ: మండల కేంద్రమైన తడ కండ్రిగ బజారులో జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి వద్ద ఏర్పడిన గుంటను తడకండ్రిగ గ్రామ యువకుడు తన స్వంత నిధులతో గుంటను పూడ్చి సేహబాష్ అనిపించు కున్నాడు.తడ కండ్రిగ బజారు సమీపం లో జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి వద్ద గత రెండు నెలలుగా బారి గుంట ఏర్పడటం తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ, ప్రమాదాలు జరగుతున్నా జాతీయ రహదారి నిర్వాహకులు పట్టించు కొక పోవడం తో తడ కండ్రిగ గ్రామానికి చెందిన పాలా గోపీనాథ్ స్పందించి తన స్వంత నిధులతో గుంటను పూడ్చడం తో స్థానికులు గోపీనాథ్ ను పలువురు అభినందించారు.

మాజీ మంత్రి ఆర్.కె.రోజా దాతృత్వం అభినందనీయం

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత పౌష్టికాహార వితరణ కార్యక్రమం యధావిదిగా జరిగింది. అందరి ఆకలి తీర్చే ఈకార్యక్రమంని ప్రతి బుధవారం ఆయా పట్టణ మునిసిపల్ చెర్మన్లు వైస్ చేర్మన్లు దగ్గరుండి వడ్డించడం జరుగుతోంది. బుధవారం ఉదయం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రత్యేకంగా మహిళా కౌన్సిలర్లంతా హాజరై మహిళలకు ఆహారాన్ని వడ్డించి తమ సంఘీభావాన్ని వ్యక్తంచేశారు. తల్లులే కాకుండా పుట్టబోయే పిల్లలు కూడా ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశ్యంతో వారికి ఉచితంగా పౌష్టికాహారాన్ని అందించాలనే ఆమె ఆలోచన అధ్భుతమని, గెలుపోటములకు అతీతంగా దాన్ని కొనసాగించడం ఆమె సేవాగుణానికి నిదర్శనమని వారు రోజమ్మ దాతృత్వాన్ని కొనియాడారు. గత ఐదేళ్ళుగా తన నగరి నియోజకవర్గంలోని రెండు పెద్ద ఆసుపత్రులకు వచ్చే వారి ఆకలి తీర్చడం కోసం తన కష్టార్జితాన్ని వెచ్చిస్తున్న మాజీ మంత్రి రోజమ్మ దాతృత్వంఅందరికీఆదర్శనీయమని, ఆమె చేసే మంచిపనులకు తామెప్పుడూ తోడుగా ఉండి సహకరిస్తామని అన్నారు.

మహాభారత మహోత్సవం ప్రారంభం

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం దామలచెరువు గ్రామపంచాయతీ మబ్బు నాయన పల్లిలో బుధవారం నుండి మహాభారత మహొత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మబ్బు నేని చైతన్య కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేటి నుండి వచ్చే నెల 11వ తేదీ వరకు 12 రోజులపాటు మహాభారతం నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ మబ్బునేని రఘుపతి తెలిపారు. బుధవారం ధ్వజారోహణం కార్యక్రమాన్నినిర్వహించి మహాభారత మహొత్సవాన్ని ప్రారంభించారు. మొదటి రోజు మధ్యాహ్నం హరికథ, రాత్రి శ్రీకృష్ణ లీలలు నాటకం ఉంటుందని, రాత్రి దామలచెరువు మ్యాంగో నగర్ కు చెందిన జి.ఎస్.జె మ్యాంగో మర్చంట్స్ షాజహాన్ కుమారులు షాహీర్, దిల్షాన్ లు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాభారత మహొత్సవం సందర్భంగా ప్రతిరోజు మధ్యాహ్నం హరికథ , రాత్రి నాటకం కార్యక్రమాలు ఉంటాయని అలాగే ప్రతిరోజు రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు మహాభారతాన్ని తిలకించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మబ్బునేనిచైతన్య కుమార్ ప్రచారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సేవలు అందించండి

అదనపు ఈఓను కోరిన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసరావు

విశాలాంధ్ర - తిరుపతి : టిటిడి అదనపు ఈఓ వెంకయ్య చౌదరిని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు కలిశారు. కొత్తగా అదనపు ఈఓ గా బాధ్యతలు స్వీకరించిన వెంకయ్య చౌదరికి శాలువ కప్పి శ్రీవారి ప్రతిమను అందించారు. తిరుమల జనసేన అధ్యక్షులు మురళితో పాటు జనసేన తిరుమల కమిటీని అదనపు ఈఓ కు పరిచయం చేశారు. అలాగే జనసేన తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డిని అదనపు ఈఓ కు ఎమ్మెల్యే పరిచయం చేశారు. కాగా స్థానికుల సమస్యలతో పాటు భక్తులకు మెరుగైన సౌఖ్యరాల కల్పనపై అదనపు ఈఓకు ఎమ్మెల్యే వినతి పత్రం ఇచ్చారు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో ఆగమ విరుద్ధమైన ఎన్నో పనులు చేశారని అదనపు ఈఓ దృష్టికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తీసుకొచ్చారు. భక్తుల దర్శనాల సమయాల మార్పు చేర్పులు, అనుమతిలేని హకర్స్ తొలగింపు, గ్యాస్ గోడౌన్ పునరుద్ధరణ, బాలాజీ నగర్ వాసులకు పద్మవిభూషణ్ చిరంజీవి ఇచ్చిన హామీలను అదనపు ఈఓ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్ళారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై అదనపు ఈఓ సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మీటింగ్ ఏర్పాటు చేసి చర్చించి పరిష్కరిస్తామన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని సిఎం చంద్రబాబుకు వినతి

విశాలాంధ్ర-కుప్పం: కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలో నూతనముగా నియామకులైన పర్మనెంట్ ఉద్యోగస్తులు గా విధులు నిర్వహిస్తున్న 40 మంది ఉద్యోగ భద్రత కల్పించాలంటూ సిఎం చంద్రబాబుకు అమరావతిలో వినతి పత్రాన్ని అందజేశారు. మేము గత నాలుగు సంవత్సరములుగా కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థలో వివిధ సెక్షన్ కార్యాల నందు వివిధ విభాగాలలో విధులు నిర్వహిస్తున్నాము. ఆరు నెలలు జీతభత్యాలు లేకుండా విధులు నిర్వహించాము. తరువాత మాకు కంటింజెంట్ వర్కర్స్ (డైలీ వేజెస్) రూపేనా రూ. 12,500 వోచర్ జీతం మార్చి 1, 2021 నుండి ఇచ్చారని, 20 నెలల విధులకు గాను జీతం చెల్లించినారు. 15 అక్టోబర్, 2022 నుండి 40 మందికి కన్సాలిడే ఆర్డర్ చేస్తూ వేతనాలు చెల్లించారు అని అనంతరం 13 నెలలు కన్సాలిడేట్ తర్వాత మాకు ఉద్యోగ రెగ్యులరైజేషన్ పర్మినెంట్ ఆర్డర్ చేస్తూ వేతనాలు చెల్లించారు. గత నెల రోజులుగా తాము ఉద్యోగ అభద్రత భయంతో గడుపుతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వర్యులు సానుకులంగా స్పందిస్తూ తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు అని తెలిపారు. అలాగే రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసి మాగోడు వెల్లబుచ్చుకొని వినతి పత్రం సమర్పించాము అని నూతనముగా నియామకులైన పర్మనెంట్ ఉద్యోగస్తులు తెలిపారు.

చిన్నగోవిందుకు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర-గంగవరం: పది లక్షలు విలువ చేసే పందుల దొంగలించబడిన కేసులో చాకచక్యంగా ముద్దాయిలను పట్టుకొని పది లక్షల రికవరీ చేసి సొత్తు స్వాదీనం చేసుకొన్నా కేసులో బుధవారం ఎస్పీ సముద్దాయి లను అరెస్ట్ చేసి నందుకు గంగవరం ఇన్స్పెక్టర్ చిన్న గోవిందు అభినందించి ప్రశంస పత్రం

ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: ఇంటింటికి వెళ్లి పెన్షన్ ను ఇవ్వాలని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అధికారులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గూడూరు పట్టణంలోని టీడీపీ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం పెన్షన్‌ను పెంచి లబ్ధిదారులకు ఇంటి వద్దనే పెన్షన్ ఇచ్చిన ఘనత సి. ఎం చంద్రబాబుకి దక్కుతుందన్నారు. అధికారులు, అదేవిధంగా గూడూరు పట్టణంలో ఆగస్ట్ -15వ తేదీన పేద వాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తామన్నారు. పెన్షన్ పంపిణి లో నాయకులు,కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చాన్‌బాషా, వాటంబెడు శివ కుమార్, బిల్లు చెంచు రామయ్య, వెంకటేశ్వర రాజు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు పుస్తకాలు వితరణ

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఉచిత సేవ చేయడం ఒక దాతృత్వం కలిగిన వ్యక్తులు మాత్రమే సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని మండల మొదటి విద్యాశాఖ అధికారికి రవీంద్రనాథ్ పేర్కొన్నారు మండలంలోని మొక్కల చేను యానాది గిరిజన కాలనీ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు బుధవారం పుత్తూరు పట్టణానికి చెందిన సంజీవ సింహ ట్రస్ట్ చైర్మన్ డిఎన్ వెంకటేశులు నోటు పుస్తకాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి విద్యా శాఖ అధికారి మాట్లాడుతూ పేదల పట్ల దాతృత్వం కలిగి సేవ చేయడం చదువుకున్న విద్యావంతులు ఉన్నత స్థాయిలో ఉన్న వారు మాత్రమే సేవా కార్యక్రమాలు చేయడంలో ముందు ఉంటారని చైర్మన్ డిఎన్ వెంకటేశులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగం చేస్తూ ఉద్యోగ బాధ్యత సేవా బాధ్యత కలిగి ఉచిత సేవలు అందించడంలో ముందు ఉంటారని కొనియాడారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ చదువు, ఆకలి విలువ తెలుసుకున్న వ్యక్తిని కాబట్టి, తల్లిదండ్రుల విలువ తెలుసుకొని వారి పేరుపై సేవా కార్యక్రమాలు చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి వి దివాకర్, పాఠశాల ఉపాధ్యాయులు జగన్నాథం పాల్గొన్నారు.

త్రాగునీరు ఇప్పించండీ సారూ..

- 15 రోజులుగా త్రాగునీరు లేక అవస్థలు

- సచివాలయాన్ని ముట్టడించిన రాజీవ్ కాలనీవాసులు

విశాలాంధ్ర-తడ: మండల కేంద్రమైన తడ కండ్రిగ రాజీవ్ కాలనీలో గత 15 రోజులుగా కలుషిత మైన త్రాగు నీరు సరఫరా జరుగుతుంది అని తాగేందుకు మంచినీరు సరఫరా చేయాలంటూ బుధవారం ఆ కాలనీ వాసులు తడకండ్రిగ సచివాలయాన్ని ముట్టడించారు. రాజీవ్ కాలనీకి సరఫరా జరిగే పైప్ లైన్ మరమ్మతు సరిచేసినప్పటి నుండి 15 రోజులుగా త్రాగు నీరు సరఫరా కలుషిత నీరు వస్తుంది అని అధికారులకు తెలియ పరిచియున్నామని, అధికారులు పైప్ లైను మరమ్మత్తు చేసినా కూడా త్రాగు నీరు కలుషితంగా రావడంతో సచివాలయం లో అధికారులకు విన్నవించు కోవడం కోసం కాలనీ వాసులు సచివాలయ సెక్రెటరీ కి వినతి పత్రం అందజేశారు. దీంతో స్పందించిన సెక్రటరీ గాబ్రియల్ మంచినీటి ట్యాంకర్లతో రాజీవ్ కాలనీ వాసులకు మంచినీరు సరఫరా చేశారు. త్వరలో పైప్ లైన్ మరమ్మత్తు లు చేసి శాశ్వత పరిష్కారం చేస్తామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు.

కంచెపంటగా సజ్జ వేయండి

విశాలాంధ్ర - గంగవరం : కంచె పంటగా సజ్జనుల వేయాలని జిల్లా వనరులు కేంద్రం ఏడీ నగపద్మిని అన్నారు. బుధవారం పత్తి కొండ గ్రామంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు వేరుశెనగ పంట పూత దశలో జిప్స్ పంటకు వేయాలనీ పంటను విత్తే ముందు విత్తనశుద్ధి చేయాలన్నారు. భూసార పరీక్షలు చేఇంచుకొని ఎరువులు వాడకం చేయాలన్నారు. కార్యక్రమంలో రైతులు వ్యవసాయ అధికారిని హేమలత పాల్గొన్నారు.

జనసేనలో చేరిన మహబూబ్ బాషా

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రేణిగుంట మేజర్ పంచాయతీ 5వ వార్డు మెంబర్, వైసీపీ నాయకుడు పురిమిల్ల మహబూబ్ బాషా జనసేన పార్టీలో చేరారు. బుధవారం మహబూబ్ బాషాకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వినుత కోటా కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. మహబూబ్ బాషా వృత్తి పరంగా న్యాయవాది, అలాగే నూర్ బాషా సంక్షేమ సంఘం తిరుపతి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగరం భాస్కర్ బాబు, పట్టణ అధ్యక్షులు భాగ్య లక్ష్మీ పాల్గొన్నారు.

సుజనాచౌదరికి ముక్కంటీ తీర్థ ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయవాడ (పశ్చిమ) శాసనసభ్యులు, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరికి బిజెపి రాష్ట్ర కార్యదర్శికోలా ఆనంద్ సాలువతో సత్కరించి ముక్కంటీశ్వరుని తీర్థ ప్రసాదాలను అందించి, అభినందనలు తెలియజేశారు. విజయవాడ (పశ్చిమ) శాసనసభ్యులు సుజనాచౌదరి తిరుమల దర్శనానికి విచ్చేసిన సందర్భంగా వారిని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట మండలం గాజులమండ్యంవద్ద మర్యాద పూర్వకంగా కలిసి శ్రీ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించి, వారికి స్థానిక నాయకులను పరిచయం చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి అమర్ నాథ్, టిడిపి యువ నాయకులు సత్రవాడ ప్రవీణ్, శివ రాయల్, యువ మోర్చ నాయకులు సజ్జా హరిష్, భరత్ నాయుడు, సాయి, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌పై అవగాహన

విశాలాంధ్ర-గూడూరు: ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని గూడూరు రూరల్ సీఐ వేణుగోపాల్ రెడ్డి , రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ లు పేర్కొన్నారు. బుధ వారం గూడూరు రూరల్ పరిధిలోని పోటు పాలెం కూడలి వద్ద వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రోడ్డు ప్రమాదాల్లో ద్వి చక్ర వాహన దారులు మరణిస్తున్నారు అని చాలా బాధాకరం అన్నారు.ప్రధానంగాహెల్మెట్ ధరించక పోవడం వలన మరణిస్తున్నారు అన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ను ధరించాలని తమ విలువైన ప్రాణాలను కాపాడు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు వారు కూరగాయలు మార్కెట్ మరియు పూల మార్కెట్ నందు పరిశుభ్రతను కమిషనర్ పరిశీలించారు. సదరు మార్కెట్ వ్యాపార వర్గాలతో పరిశుభ్రత పాటించాలని తెలియ చేశారు. రోడ్డుకు అడ్డుగా కూరగాయల గంపలు మరియు ఇతర సామాగ్రి ఉంచి ప్రజలకు, వాహనాల పార్కింగ్ కి అంతరాయం కలిగించరాదని కూరగాయల అమ్మకం దారులకు తెలియ చేశారు. ఎన్జీవో కాలనీలో ఆవులు మరియు గేదెలు షెడ్ ఇళ్లమధ్య ఏర్పాటు చేయడం వలన చుట్టు ప్రక్కల వున్న కాలనీ వాసులు దుర్గంధంతో మరియు వ్యర్థాలను పురపాలక సంఘం మురికి కాలువలో వదలటం వలన ఎన్జీవో కాలనీ మొత్తం మురికి కాలువ పశువుల వ్యర్థాలతో నిండి దుర్గంధం కొడుతోందని కమిషనర్ కే ఎల్ ఎన్ రెడ్డి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ విషయమై సదరు ఆవులు గేదెల షెడ్ ను కమిషనర్ పుత్తూరు వారు పరిశీలించి యజమానికి మూడు రోజులు టైం ఇచ్చి ఆవులను పట్టణానికి దూరంగా షెడ్ ఏర్పాటుచేసుకొనవలెనని లేనియడల చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగునని హెచ్చరించారు. ఎన్జీవో కాలనీ కాలనీ మరియు వాసవి నగర్ లలో ఎంసి పుత్తూరు వారు వాటర్ టెస్టింగ్ మీటర్స్‌తో త్రాగునీరులో క్లోరినేషన్ సాతాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద వర్షం కారణంగా ఏర్పడిన గుంతలకు మిగిలిపోయిన తారు మునిసిపల్ జెసిపితో మరియు ట్రాక్టర్లు వినియోగించి గుంతలు పూడ్చి పాదాచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది. పుత్తూరు పురపాలక సంఘం సర్వ సభ్య సమావేశం చైర్మన్ ఆనంగి హరి ఆధ్వర్యము లో నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు అన్నా కాంటీన్ ఏర్పాటు చేయుటకు ఏపీఎస్ఆర్టీసీ బస్సు స్టాండ్ వద్ద స్థలాన్ని పరిశీలించడం జరిగింది.

దీర్ఘకాలిక జబ్బులపై ఉపాధి సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందికి దీర్ఘకాలికి జబ్బులైన హెచ్ఐవి ఎయిడ్స్ టీబి, క్యాన్సర్, లపై స్థానిక స్టెప్స్ సంస్థ వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జబ్బుల లక్షణాలు, కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్ ఉపాధి హామీ సిబ్బందికి వివరించారు. 2017 ఎయిడ్స్ నియంత్రణ, నివారణ చట్టం ప్రకారం ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల, వారి కుటుంబ సభ్యుల పట్ల ఎటువంటి వివక్షత చూపరాదని, ఆ విధంగా చూపినట్లయితే చట్ట ప్రకారం శిక్షర్హులు అవుతారని తెలిపారు. ఈ జబ్బుతో బాధపడే వారికి, అదే విధంగా జబ్బు వచ్చే అవకాశాలు ఉన్నవారికి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి, వారి సొంత పొలాల్లో కూడా పనులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఏపీవో దినేష్ ని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది భాస్కర్, సురేష్, దేవా, సునీత, కళావతి, లక్ష్మి, నందగోపాల్ ఉపాధి హామీ సిబ్బంది ఈసీ, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

3న రొంపిచర్ల మండల సమావేశం

విశాలాంధ్ర-రొంపిచర్ల: రొంపిచర్ల మండలం సర్వసభ్య సమావేశం ఆగస్టు 3 జరుగుతుందని ఎంపీడీవో రెడ్డప్ప ఆచారి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 3 ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి వివిధ శాఖల అధికారులు, స్థానిక జడ్పీటీసీలు, ఎంపీటీసీలు సర్పంచులు, హాజరుకావాలని కోరారు. జూలై 4వ తేదీ కోరం లేక సమావేశం వాయిదా పడటం జరిగింది. తిరిగి నిర్వహించబడే ఈ సమావేశానికైనా సభ్యులు హాజరవుతారు లేదో వేచి చూడాల్సి ఉంది.

ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచండి

విశాలాంధ్ర-తడ : జాతీయ ఉపాధి హామీ పనులలో సరిత గతిన పూర్తి చేసేందుకు ఉపాధి హామీ కూలీలను పెంచాలని స్థానిక ఎంపీడీవో విజయ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంజిఎన్ ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు రోజువారి కనీస వేతనం 300 రూపాయలు వచ్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు, స్పీకర్స్ బిల్లును ఫలితంగా సమర్పించాలని ఉపాధిహామీ పనులలో ఉపాధి కూలీలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఏపీవోకి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్జీఎస్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రమేష్ చంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులకు ఎంఎల్ఏ పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి : ఇటీవల మృతి చెందిన మాజీ ఉమ్మడి చిత్తూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గంధమనేని రమేష్ చంద్ర ప్రసాద్ కుటుంబ సభ్యులను శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పరామర్శించారు. బుధవారం ఎమ్మెల్యే రమేష్ చంద్ర ప్రసాద్ స్వగృహానికి వెళ్లి వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. గంధమనేని రమేష్ చంద్ర ప్రసాద్ మరణం పార్టీకి తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తను ఉన్నానని మరిచిపోవద్దని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఎమ్మెల్యే వెంట భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఉన్నారు.

తలకోనలోని గదులకు వేలం

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: మండలంలోని తలకోన సిద్దేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని మూడు గదులకు వేలం పాట నిర్వహించనున్నట్టు ఆలయ ఈఓ జయకుమార్ వెల్లడించారు. ఏడాది పాటు వ్యాపారం చేసుకోవడానికి గురువారం ఉదయం 11 గంటలకు వేలం జరుగుతుందని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు రూ.5 వేలు ధరావత్తు చెల్లించాలని ఆలయ ఈఓ సూచించారు.

ధ్వజా అవరోహణంతో ముగిసిన ఆడికృత్తిక ఉత్సవాలు

తెప్పపై విహరిస్తూ భక్తులకు అభయ మిచ్చిన సుబ్రమన్యస్వామి

విశాలాంధ్ర-కార్వేటినగరం: స్కంధ పుష్కరిణీ సమీపంలో కుమార గిరిపై వెలసి ఉన్న వల్లీ దేవ సేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం దోజాల అవరోహణంతో వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి మూలవిరాట్టు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లను పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు. విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అలాగే వేద పండితులు వేద మంత్రాల నడుమ ధ్వజా అదరోహణ కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తులు ఐదో రోజు కూడా కావళ్లతో వచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు దేవాదాయశాఖ ఈవో కృష్ణనాయక్ తీర్థ ప్రసాదాలను అందించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రవియాదవ్, దీపక్ రెడ్డి, శేఖర్ రాజు, చందురాజు ఆలయ అధ్యక్షుడు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. -కనుల పండువగా తెప్పోత్సవం బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడువ రోజు స్కంధపుష్కరిణీలో ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడువ రోజు స్కంధపుష్కరిణీలో నిర్వహించి వల్లీ, దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి తెప్పోత్సవం వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింత తోపు ఎస్టీకాలనీ వాసులు ప్రత్యేక వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా స్వామివారికి సారెను సమర్పించారు. అనంతరం వల్లీ, దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామి వారిని పట్టు వస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి తెప్పపై ప్రతిష్ఠించి తెప్పోత్సవం చేపట్టారు. స్వామివారు తెప్పపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ క్రమంలో భాగంగా భక్తులు స్కంద పుష్కరిణీలో కర్పూర నీరాజనాలు స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

తెదేపాలో చేరిన వైసీపీ నేతలు

విశాలాంధ్ర-కుప్పం: వైసీపీ కౌన్సిలర్లు, ఎంపీటీసీ, సర్పంచ్ లు పలువురు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. కుప్పం మున్సిపాలిటీకి చెందిన ఐదుమంది కౌన్సిలర్లు జగన్, రవి, సోముశేఖర్, ఎంఆర్ సురేష్, సయ్యద్ అలీ, గుడుపల్లి మండలానికి చెందిన ఎంపీటీసీలు నారాయణస్వామి, వెంకటేశ్వరమ్మ, శ్రీకాంత్, వెంకటేష్, రాజేశ్వరి, సంపంగి, కుప్పం మండలానికి చెందిన తిమ్మరాయన్, శ్రీనాథ్, నారాయణ, శాంతిపురం మండలానికి చెందిన ఉమాదేవి శేఖర్, వనితా సుబ్రహ్మణ్యం, రవి కుమార్, చంద్రప్ప, బివిఎన్.వెంకటేష్ అమరావతి లో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు సమక్షంలో ఎంపీటీసీలు, ఐదుగురు కౌన్సిలర్లు తెదేపా పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి సీఎం చంద్రబాబు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నేతలు చంద్రశేఖర్, రాజకుమార్, డా. సురేష్ బాబు, మునిరాజు, బాబు, సుబ్బు, ప్రతాప్ తదితరులు పల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరంలోనే కుమారగిరి పై వెలసి ఉన్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఉండి లెక్కించగా లక్ష 25 వేల రూపాయలు తలనీలాలు వేలం పాట ద్వారా వచ్చినట్లు ఆలయ ఈవో ఎం కృష్ణ నాయక్, ఆలయ మాజీ అధ్యక్షులు మేళం రవి యాదవ్ తెలిపారు. అదేవిధంగా తాత్కాలిక ఉంటే ద్వారా 3 లక్షల 16,771, శాశ్వత ఉండే ద్వారా 64 వేల 775 రూపాయలు,, ఆరు లక్షల 20వేల ఆరు వందల ఇరవై రూపాయలు, వివిధ మండలాలకు చెందిన భక్తులు డొనేషన్ ద్వారా నాలుగు లక్షల ఇరవై రెండు వేల 932 రూపాయలు వచ్చినట్లు వారి పేర్కొన్నారు. మొత్తం కలిపి 15 లక్షల 50వేల రూపాయలు వచ్చినట్లు తెలియజేశారు. ఆడి కృత్తిక సందర్భంగా ఆలయ సిబ్బందికి, చేపట్టిన ఈవో కృష్ణ నాయక్, ఆలయ మాజీ చైర్మన్ రవి యాదవ్లు తెలియజేశారు.

నూతన మున్సిపల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేటలోని మున్సిపల్ కార్యాలయం పై నూతన భవనాన్ని 45 లక్షల రూపాయల సాధారణ నిధులతో భవనాన్ని నిర్మించారు ఈ భవనాన్ని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల విజయ్ శ్రీ చేతుల మీదుగా ప్రారంభించారు. శాసనసభ్యులకు మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ పుష్పగుచ్చాన్ని అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆమెకు శాలువా పోలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ పార్లమెంటు సభ్యులు సులూరుపేట ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాలు, సులూరుపేట పట్టణ అధ్యక్షులు ఆకుతోట రమేష్, పట్టణ కార్యదర్శి ఏజీ కిషోర్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు తిరుమూరి సుధాకర్ రెడ్డి, మాధవ నాయుడు, అలవల శ్రీనివాసులు, తడ, సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆక్సిలెంట్ ఫార్మా పరిశ్రమకు 'యూఎస్-ఎఫ్ డి ఏ' సర్టిఫికెట్

విశాలాంధ్ర-సత్యవేడు: యునైటెడ్ స్టేట్స్ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ యుఎస్ ఎఫ్డిఏ నుండి మొదటి ఎస్టాబ్లిష్మెంట్ ఇన్స్పెక్షన్ రిపోర్ట్ ని శ్రీసిటీలోని ఆక్సిలెంట్ ఫార్మా సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ పొందింది. ఈ సర్టిఫికెట్ అందించే సంస్థ ఈ ఏడాది జూన్ 17-21 తేదీల మధ్య పరిశ్రమను సందర్శించి నాణ్యత తనిఖీలు నిర్వహించింది.ఈ సర్టిఫికెట్ పొందడం తమకెంతో సంతోషంగా ఉందంటూ ఆక్సిలెంట్ ఫార్మా సహ-వ్యవస్థాపకుడు, ఛైర్మన్ జితేష్ దేవేంద్ర పేర్కొన్నారు.ఈ ప్రతిష్ఠాత్మక గుర్తింపు తమ సంస్థకు మరింత విలువను జోడిస్తుందన్నారు. తమ ఓరల్ డ్రగ్ ఉత్పత్తులకు సంబంధించి ఈ తనిఖీలు జరుగగా,రానున్న మరో 12 నెలల సమయంలో తమ ఇతర ఉత్పత్తులకు సంబంధించ తనిఖీలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.చెన్నైలో ప్రధాన కార్యాలయం కలిగి వున్న ఆక్సిలెంట్ ఫార్మా సంస్థ శ్రీసిటీలో భారీ ఉత్పత్తి కేంద్రం నెలకొల్పి రెండు తయారీ బ్లాక్ లలో ఉత్పత్తులు చేస్తోంది.వ్యాపార విస్తరణలో భాగంగా యుఎస్, కెనడా, యూరప్, యుకె, ఆస్ట్రేలియా తదితర దేశాల మార్కెట్, లైసెన్సింగ్పై దృష్టి సారించింది.

ఏఐటియుసి జాతీయ సమితి సమ్మేళనాలను జయప్రదం చేయండి

సెప్టెంబర్ 3న జరిగే భారీ బహిరంగ సభకు కార్మిక వర్గం కదలండి: ఏఐటియుసి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: నారాయణ వనం మండల జనరల్ బాడీ సమావేశం ఓ ప్రైవేట్ స్కూల్ నందు జరిగింది నారాయణ వనం ప్రాంతంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఈ సమావేశంలో చర్చించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని అందుకోసం ఏఐటియుసి జాతీయ సమ్మేళనాలు మన రాష్ట్రంలో విశాఖపట్నంలో సెప్టెంబర్ 1, 2, 3 తేదీల్లో జరుగుతాయని అందులో 3వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం కదిలి రావాలి అని వాడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నారాయణవనం మండల నూతన ఏఐటియుసి కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. ఏఐటియుసి నారాయణవనం మండల సమితి అధ్యక్ష, కార్యద ర్శులుగా శేషాద్రి, బాబు మేస్త్రి లు ఎన్నిక 25 మందితో డివిజన్ సమితి 13 కార్యవర్గ వర్గ సభ్యులు గా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షు లుగా ఎస్ చంద్రబాబు అధ్యక్షు లుగా శేషాద్రి, ప్రధాన కార్యదర్శిగా బాబు మేస్త్రి, ఉపాధ్యక్షులుగా వరలక్ష్మి, శాంతి, సుబ్రహ్మణ్యం, మణి సహాయ కార్యదర్శిలుగా చెంగయ్య, దామోదరన్, సరిత, శేఖర్, దేశమ్మ, కోశాధికారిగా టికే వెంకటేష్, కౌన్సిల్ సభ్యులుగా చిరంజీవి, శేఖర్, వాసు, పయనీ, మునిరత్నం, ఉమాపతి, వసంత, జయదేవ్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

తిరుమల బాలజీనగర్‌లో

సచివాలయ నిర్మాణానికి భూమిపూజ

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల బాలాజీ నగర్ నందు సచివాలయానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు 50లక్షలతో తిరుమలలో సచివాలయం నిర్మిస్తున్నాం.ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాత సచివాలయం ఏర్పాటు శు భపరిణామంతిరుమలవాసులకు సచివాలయం త్వరలో అందుబాటు లోకి వస్తుంది తిరుమలవాసుల సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇప్పటికే తిరుమల వాసుల సమస్యలను ఈఓ, అదనపు ఈఓల దృష్టికి తీసుకెళ్ళాను. తిరుమల నుంచి సిఎం చంద్రబాబు నాయుడు ప్రక్షాళన ప్రారంభించారుతప్పు చేసిన వాళ్ళకు శిక్ష తప్పదు. జనసేనసభ్యత్వ నమోదు కు మంచి స్పందన లభిస్తోంది. ఇప్పటికే తిరుపతి నియోజకవర్గంలో 14వేల క్రియాశీల సభ్యత్వం తీసుకున్నారు. ఆగస్టు 5వ తేది వరకు జనసేన క్రియాశీల సభ్యత్వం నమోదు గడువు పవన్ కళ్యాణ్ పొడిగించారుపవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన సానుభూతి పరులు సభ్యత్వ నమోదు తీసుకోవాలి అని కోరారుతిరుమల బాలాజీ నగర్ నందు సచివాలయం ప్రారంభ మహోత్సవ కార్యక్రమంలో భూమి పూజ నందు పాల్గొన్న తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ, ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యేఆరణి శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, క్లస్టర్ ఇన్చార్జి శ్రీధర్ వర్మ, రాష్ట్ర నాయకులు దంపూరి భాస్కర్ యాదవ్, మన్యం శ్రీనివాసులు, తిరుమల నగర పార్టీ అధ్యక్షులు రాజు యాదవ్, ప్రధానకార్యదర్శి శివ షణ్ముగం బద్దెల సతీష్ రాయల్ మరియు తిరుమల తిరుపతి ముఖ్య నాయకులు.

ప్రశాంతంగా మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని శ్రీ శక్తి భవనము నందు బుధవారం సాధారణ మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశం జరిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సూళ్లూరుపేట శాసనసభ్యురాలు మొట్టమొదటిసారిగా హాజరయ్యారు. వీరితోపాటు మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూరగాయల మార్కెట్, మున్సిపల్ కాంప్లెక్స్ లు వేలం పాటలు నిర్వహించి ఎవరికి ఇబ్బందులు లేకుండా చాలా చక్కగా నిర్వహించారని, త్వరలోనే పట్టణంలో మరమ్మతులకు గురైన రోడ్లను మరమ్మతులు చేసేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాదు, కౌన్సిలర్లు ప్రముఖుల విజయలక్ష్మి, చిన్ని సత్యనారాయణ, రామకృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పద్మావతి తదితరులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం బుధవారం పూర్వ విద్యార్థి రైల్వే ఉద్యోగి పూర్ణచంద్ ఆర్థిక సహాయం అందించారు.మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యధిక మార్కులతో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులైన నవ్య దేవాంగ 578 మార్కులు, రీష్మ దేవాంగ 564 మార్కులు, సుప్రియ 539 మార్కులతో పరీక్షలలో ప్రతిభ చూపినందుకు తలారివెట్టుకు చెందిన ప్రసాద్ కుమారుడు పాఠశాల పూర్వ విద్యార్థి రైల్వే ఉద్యోగి పూర్ణ చంద్ ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు నగదు ప్రోత్సాహకం ప్రధానోపాధ్యాయులు రూపేష్ కుమార్ ద్వారా అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు యువశ్రీ మురళి, సురేష్ బాబు, నాదెండ్ల మురళి, ఒబ్బుదేవి ప్రసాద్, దాసు,మాధవీలత, లక్ష్మయ్య, జగన్నాధం, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరెంట్ ఆఫీస్‌కు సూచికబోర్డు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర - చంద్రగిరి: నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో సుమారు 70 సంవత్సరాలు చరిత్ర కలిగిన కరెంట్ ఆఫీస్‌కు వెళ్ళే సూచిక బోర్డు లేక ప్రజలు వినియోగదారులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణంలో అడిషనల్ ఇంజనీర్ కార్యాలయం (ఏడి), ఆపరేషన్ ఏఈ కార్యాలయం, చంద్రగిరి షిఫ్ట్ ఆపరేటర్ల ఆఫీస్, రూరల్ ఏఈ ఆఫీస్, కరెంట్ బిల్లులు కట్టే ఎలక్ట్రికల్ రెవెన్యూ ఆఫీస్ (ఈ ఆర్ ఓ) ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ కార్యాలయందు సుమారు 60 నుంచి 70 మంది వరకు సిబ్బంది పని చేస్తున్నట్లు సమాచారం. చంద్రగిరి మండలంలో ప్రతి ఒక్క కార్యాలయం లోకి వెళ్లేందుకు ఆవరణంలో ముందు భాగాన సంబంధిత కార్యాలయము యొక్క సూచికబోర్డును ఏర్పాటు చేసుకుంటారు. కానీ సుమారు 70 సంవత్సరములుగా ఒకే చోట ఉన్న విద్యుత్ ఆఫీస్ కు సూచిక బోర్డు మాత్రం కనపడకపోవడం చాలా దురదృష్టకరం. అదే రోడ్డులో కాస్త దూరముగా ఉన్న కరెంట్ ఆఫీస్ కు సంబంధించిన 132/33 కె.వి. కార్యాలయము నకు బోర్డు ఏర్పాటు చేసి ఉన్నారు. ఆ బోర్డు ని చూసి చాలామంది ముసలి ముతక నడిచి నడవలేక ఆ కార్యాలయము వద్దకు వెళ్లి కరెంటు బిల్లులు కట్టించుకోవాల్సిందిగా కోరుతున్నారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది కరెంటు బిల్లులు కట్టే స్థలం ఇది కాదని ముందరే ఉందని అక్కడ వెళ్లి కరెంటు బిల్లులు కట్టుకోండి అని చెప్పుతున్నారు. మరలా తిరిగి ముందుకు వచ్చి రోడ్డుపై వెళ్లే వాళ్ళని కరెంటు బిల్లులు ఎక్కడ కట్టాలని కనుక్కొని ఆఫీస్ వద్దకు వచ్చి కరెంట్ బిల్లులు కడుతున్నారు. కరెంట్ ఆఫీసుకు వెళ్లేందుకు ఆవరణం ముందు భాగాన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

పేరూరులో కాలువ పొరంబోకు కబ్జా యత్నం..?

రెవెన్యూ హెచ్చరిక బోర్డు సైతం మాయం - పట్టపగలే జేసీబీలతో కాలువ పూడ్చివేత

తిరగబడ్డ ఎస్సీ కాలనీ మహిళలు - కబ్జాల్లో హెూంగార్డు కీలకపాత్ర..!

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో భూదొంగలు స్వైర్యవిహారం చేస్తున్నారు.కాలువలు, చెరువులు,పొరంబోకు స్థలాలు కనిపిస్తే చాలు వాలిపోతున్నారు.జేసీబీలను తీసుకెళ్లి మరీ పూడ్చివే స్తున్నారు.తమ కబ్జాలకు నియోజకవర్గ ప్రజాప్రతినిధి పేరును విచ్చలవిడిగా వాడుకోంటున్నారు.స్థానికులు రెవెన్యూ, పోలీసు లకు ఫిర్యాదు చేస్తున్నారు.కబ్జా భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా కూడా వాటిని కూడా తొలగించి, మాయం చేయడం ఈ భూదొంగల బరితెగింపుకు నిదర్శనం .రూ.2 కోట్ల చెరువు,కాలువల కబ్జాయత్నం,ఎమ్మెల్యే ఆగ్రహం.... ఓ! పేరూరు పంచాయతీలో ఇప్పటికే పేరూరు చెరువు ,రామానూజపల్లి కాలువ పొరంబోకులను ఆక్రమిం చేందుకు కొందరు స్థానిక టీడీపీ చోటా నేతలు ప్రయత్నిం చారు. కబ్జాలకు ఎమ్మెల్యే పేరును సైతం వాడుకునేందుకు ప్రయత్నిం చారు. దాదాపు రూ.2కోట్ల విలువైన చెరువులను, కాలువలను ఆక్రమించేందుకు చదును చేశారు.స్థానికులు ఎదురు తిరగడం,కబ్జారాయుళ్లపై చంద్రగిరి ఎమ్మెలే పులివర్తి నాని సైతం ఆగ్రహం వ్యక్తం చేయడంతో వెనక్కి తగ్గారు .కబ్జాలను తాత్కాలికంగా విరమించుకున్నారు. హెచ్చరిక బోర్డు ని మాయం చేసి మరీ.....పేరూరు లెక్కదాఖల సర్వే నెంబర్ 460లో రెండు ఎకరాల వరకు కాలువ పొరంబోకు ఉంది. గతంలో రూ.2 కోట్ల విలువైన భూములను కబ్జా చేసేందుకు ప్రయత్నించి,ఎమ్మెల్యే నాని ఆగ్రహంతో వెనక్కి తగ్గిన టీడీపీ చోటా నేతలు కన్ను రూ.4 కోట్ల విలువైన ఈ కాలువపై పడింది.నాలుగు రోజుల క్రితం 200 అంకణాల మేర కాలువ గట్టును జేసీబీలతో చదును చేశారు.దీని విలువ దాదాపు కోటి రూపాయలు ఉంటుంది. పక్కనే ఉన్న రెండు ఎస్సీ కాలనీల ప్రజలు టీడీపీ చోటా నేతల కబ్జాలపై మండిపడ్డారు.జేసీబీలను అడ్డుకున్నారు.ఎమ్మెల్యేకు సైతం ఫిర్యాదు చేశారు.దీంతో రెవెన్యూ అధికారులు మంగళవారం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.ఎవరైనా ఆక్రమించే ందుకు ప్రయత్నిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆర్ఐ శివకుమార్, వీఆర్వో దిలీప్ హెచ్చరించారు. అయితే బుధవారం మళ్లీ టీడీపీ చోటా నేతలు జేసీబీలతో వచ్చారు. రెవెన్యూ అధికారుల హెచ్చరిక బోర్డులను విరిచే శారు. దానిని మాయం చేశారు. అనంతరం జేసీబీలతో మరో 200 అంకణాల కాలువ గట్టును తొలగించి ఆక్రమించేందుకు చదును చేశారు. ఎస్సీ కాలనీల మహిళలు అడ్డుకున్నారు .వారిపై దాడికి సైతం ప్రయత్నించారు.స్థానికులు 100కు కాల్ చేయడం, పోలీసులు, రెవెన్యూ అధికారులు సైతం అక్క డికి చేరుకుని కబ్జాలను అడ్డుకున్నారు.పోలీసుల ఎదుటే రెవె న్యూ అధికారులపై సైతం దాడికి ప్రయత్నించడం గమనార్హం.

కాలువ కబ్జాలో స్థానికంగా నివాసం ఉండే హెూంగార్డు కీల కపాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇతను గతంలో నూ ఓ మహిళపై దాడి చేసిన కేసులో సస్పెండ్ అయి బెయిల్‌పై రావడం గమనార్హం. పోలీసు అని చెప్పుకుని కబ్జాలకు పాల్పడుతున్న హెూంగార్డుపై జిల్లా ఎస్పీకి స్థానికులు ఫిర్యాదు చేశారు. క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. సర్వే నెంబర్ 460లోని కాలువ పొరంబోకును కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. వాటిని అడ్డుకున్నాం. జేసీబీలను సైతం గుర్తించాం. కబ్జాలకు ప్రయత్నించిన వారిపై క్రిమినల్ కేసులు న మోదు చేస్తాం.

- శివకుమార్, ఆర్ఐ, తిరుపతి రూరల్

ముఖ్యమంత్రి కలెక్టర్లతో సమీక్ష నేపథ్యంలో

నివేదికలు సిద్ధం చేయండి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ముఖ్యమంత్రి కలెక్టర్ల సమీక్ష ఆగస్ట్ మొదటి వారంలో ఉన్న నేపథ్యంలో మునిసిపల్ కార్పొరేషన్, పరిశ్రమలు, పర్యాటక తదితర ముఖ్య శాఖల అధికారులు ప్రెజెంటేషన్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లో ఆగస్ట్ నెల మొదటివారం ముఖ్యమంత్రి కలెక్టర్లతో సమీక్ష సమావేశం నిర్వహించ నున్న నేపథ్యంలో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన పలు అంశాలపై మునిసి పల్ కార్పొరేషన్, పర్యాటకశాఖ, పరిశ్రమలశాఖ, రెవెన్యూ తదితర శాఖలపై సమీక్షిస్తూ పవర్ ప్రెజెంటే షన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జాయింట్ కలెక్టర్ శు భం బన్సల్, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ మౌర్య, జెడి పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్, జడ్ ఎం ఏపీ ఐఐసి చంద్రశేఖర్, ఎస్డిసి నరసింహులు, సంచాలకులు పర్యాటకశాఖ రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక శాఖ అధికారి రూపేంద్రనాథ్‌రెడ్డి, డివిజనల్ మేనేజర్ టూరిజం దెవలప్మెంట్ కార్పొరేషన్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటరమణ సేవలు అమూల్యం

- పదవీ విరమణ సన్మాన సభలో ఏపీ ఎస్పీడీసీఎల్ సిఎండి కె. సంతోషరావు

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో వినియోగదారుల కు మెరుగైన సేవలందిస్తూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదవీ విరమణ చేస్తున్న జి. వెంకటరమణ సేవలు అమూల్యమని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు పేర్కొన్నారు. ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని అనెక్స్ బిల్డింగ్ సమావేశ మందిరంలో బుధవారం పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా సిఎండి కె. సంతోష రావు మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హెూదాల్లో ఆయన వినియోగదారులకు అందించిన సేవలను కొనియాడారు. అంతకుముందు పలువురు వక్తలు మాట్లాడుతూ వెంకటరమణ వినియోగదారులకు మెరుగైన సేవలందిస్తూ సంస్థ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించారని తెలిపారు. ఆయన శేష జీవితాన్ని సుఖసంతో షాలతో గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన జి. వెంకటరమణ మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ లో వివిధ హెూదాల్లో విధుల నిర్వహణలో తమకు సహకరించిన అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని సంస్థ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛాలు, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్/ ఫైనాన్స్ (ఎఫ్‌ఏసి) వై. లక్ష్మీ నరసయ్య, డైరెక్టర్/ప్రాజెక్ట్స్(ఎఫ్ ఎసి) పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, కె. ఆది శేషయ్య, ఆర్. పద్మ, ఎన్. శోభా వాలంటీనా, జనరల్ మేనేజర్లు రామచంద్ర రావు, మురళి, చంద్రశేఖర్ రెడ్డి, సురేంద్ర రావు, శ్రీకాంత్, గోపాల కృష్ణ, వై. వెంకట రాజు, కృష్ణారెడ్డి, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ సురేంద్ర నాయుడు, రిటైర్డ్ అధికారులు గురవయ్య, శారద, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటులో రైల్వే బడ్జెట్ చర్చ

- రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై గళమెత్తిన తిరుపతి ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి : దేశంలోని మొత్తం పండ్ల ఉత్పత్తిలో 12% వాటాతో రెండవ అతిపెద్ద పండ్ల ఉత్పత్తి రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ మామిడి, అరటి, సిట్రస్, బొప్పాయి, జామ మరియు సపోట రకాలకు ఆంధ్రా ప్రసిద్ధి చెందిన విషయాన్నీ గౌరవ సభ దృష్టికి తీసుకెళ్తూ ఆంధ్రప్రదేశ్ విజయనగరంలో కిసాన్ రైలు సేవలు అందించేందుకు ఒక ప్రధాన లోడింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇది రైల్వే మంత్రిత్వ శాఖ చూపిన అబినందనీయమైన చొరవ అయినప్పటికీ, లోడింగ్/అన లోడింగ్ స్టేషన్‌లలో రైల్వే కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలు కల్పించలేదని కావున విజయనగరం, అనంతపురం, గుంటూరు, కర్నూలు మరియు చిత్తూరులలో ఇంకా ప్రధాన స్టేషన్లలో కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల కల్పనకు మరింత వనరుల కేటాయింపు అవసరమని కోరారు.విశాఖపట్నం కేంద్రంగా "సౌత్ కోస్ట్ రైల్వే జోన్"ని ప్రకటించి సుమారు పదేళ్లు గడిచాయని విశాఖపట్నంలో ప్రధాన కార్యాలయంతో కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆమోదించిన తర్వాత విశాఖపట్నంలో స్పెషల్ డ్యూటీ అధికారిని నియమించి కొత్త జోన్ ఏర్పాటుకు ప్రణాళిక మరియు సన్నాహక పనులను చేపట్టాలని ఆదేశించారు. అప్పటి నుంచి ఎలాంటి కదలిక లేకపోవడం శోచనీయమన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం పార్లమెంటు ఆమోదించి ఎనిమిదేళ్లకు పైగా గడిచినందున విశాఖపట్నం కేంద్రంగా "సౌత్ కోస్ట్ రైల్వే జోన్" ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు.దేశంలో వివిధ ప్రాంతాలలో 21 రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డులు ఉన్నాయని, ప్రస్తుతం రైల్వే రిక్రూట్మెంట్ పరీక్షలకు తెలంగాణ రాష్ట్రంలోని సికిందరాబాద్ వెళ్లాల్సి వస్తుందని రాష్ట్రంలోని రైల్వే ఉద్యోగావకాశాల కోసం ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే రిక్రూట్‌మెంట్ జోన్‌ను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు.మారుమూల ప్రాంతా లలో పేద ప్రజలు ఆధారపడే ఏకైక రవాణా మార్గం రైల్వే, కోవిడ్ సమయంలో చాలా రైల్వే స్టాపేజ్‌లు తీసివేయబడ్డాయి మరియు ఇప్పుడు నిర్వహణ లాభదాయకతను పేర్కొంటూ చాలా స్టాప్‌లు పునరుద్ధరించబడలేదని ఈ విషయంలో, లాభదాయకతతో పాటు సామాజిక బాధ్యతతో గుర్తించి కోవిడ్ కి ముందు సమయాల్లో ఉన్న రైల్వే స్టాప్‌లను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమా ండ్ చేశారు.చాలా రైళ్లలో జనరల్ కంపార్ట్‌మెంట్లలో పరిస్థితులు పూర్తిగా దయనీయంగా ఉన్నాయని మెరుగుపర చాల్సిన అవసరాన్ని గుర్తించి సాంకేతిక అంశాలను బట్టి రెండు లేక ఒక అదనపు కంపార్ట్‌మెంట్ జనరల్ కంపార్ట్మెంట్ జోడిం చడం వంటి చిన్న మార్పును ప్రవేశపెట్టాలని కోరడం జరిగింది. సీనియర్ సిటిజన్లు మరియు అక్రెడిటేడ్ జర్నలిస్టులకు ఇచ్చిన రాయితీలను పునరు ద్ధరిస్తూ పొడిగించాలని గౌరవ మంత్రిని కోరడం జరిగింది .రేణిగుంట రైల్వే స్టేషన్ అప్‌గ్రేడేషన్ చేసేందు కు 200 కోట్లతో డీపీఆర్ డిజైన్ చేయబడిందని అది ఆమోదం పొంది మంజూరు చేయాల్సి ఉందని గుర్తు చేస్తూ రేణిగుంట రైల్వే స్టేషన్ అభివృద్ధిని త్వరితగతిన చేపట్టాలని కోరడం జరిగింది. ఇప్పటికే మంజూరైన కడప బెంగుళూరు లైన్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరడం జరిగింది.శ్రీకాళహస్తి, తిరుపతి రైల్వేస్టేషన్ల అభివృద్ధిని వేగవంతం చేస్తూ అమృత్ భారత్ పథకం కింద కలికిరి స్టేషన్ అభివృద్ధి కూడా చేపట్టాలని కోరడం జరిగిం ది.రేణిగుంట-గూడూరు మధ్య 3వ లైన్‌ను కూడా త్వరగా మం జూరు చేయాలనీ కోరడం జరిగింది.తిరుపతి నుండి మైసూరు వరకు వందేభారత్ రైలు ఏర్పాటు చేయాలనీ కోరడం జరిగింది .తిరుపతి నుండి షిర్డీకి ప్రతిరోజూ రైలు సర్వీసు ఉండా లనేది తిరుపతి ప్రజల నుండి ప్రత్యేక డిమాండ్ అని ప్రజల ఆకాంక్షను గుర్తించి తిరుపతి, షిర్డీ మధ్య ప్రతిరోజూ రైలు సర్వీసు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.ఆలయ పర్యాటకాని ప్రోత్సహిస్తూ భక్తుల రద్దీని సులభతరం చేయడానికి ఆలయ పట్టణాలైన తిరుపతి- అయోధ్య మరియు వారణాసిని కలుపుతూ ప్రత్యేక రైలు సర్వీసును ప్రవేశ పెట్టవలసినదిగా కోరడమైనది. నాయుడుపేట రైల్వేస్టేషన్‌లో నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌ను అలాగే వెండోడు రైల్వే స్టేషన్లో కృష్ణా, పూరీ ఎక్స్‌ప్రెస్‌లను ఆపేం దుకు అనుమతించవలసిందిగా కోరడమైనది.నందలూరు లోకో షెడ్‌ను మెరుగుపరచడంతోపాటు రాజంపేట, కోడూరు, ఓబుల వారిపల్లి మరియు నందలూరు స్టేషన్‌లలో కోవిడ్‌కు ముందు ఉన్న అన్నిరైలు స్టాపేజ్‌లను పునరుద్ధరించవలసినదిగా కోరడ మైనది.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
తిరుపతి సిటి, వడమాలపేట, నగరి, నాగలాపురం, డక్కిలి, ఏరాల,
రామచంద్రాపురం, సదుం, యాదమరి, వరదయ్యపాళెం
బంగారుపాలెం, రొంపిచెర్ల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9490952134